నవభూమి
www.navabhoomi.in
7 హైదరాబాద్
ఆదివారం
24 । ఆగస్టు । 2025

# పేద దళిత విద్యార్థులకు విద్యకు దూరం చేయొద్దు



**మిర్యాలగూడ నవభూమి, ఆగస్టు 23:-**పేద దళిత విద్యార్థులను విద్యకు దూరం చేయవద్దు విద్యార్థులు ఉన్నత చదువులు చదివే విధంగా ప్రోత్సహించాలని, వారిని సహకరించాలని తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు మెండికత్తి లింగయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ కోరారు. శనివారం నల్గొండ జిల్లా మిర్యాలగూడలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ సాంఘిక సంక్షేమ గురుకులాలలో నల్గొండ జిల్లాకు చెందిన పేద దళిత విద్యార్థులకు తీరని అన్యాయం జరుగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సాంఘిక సంక్షేమ గురుకులాలలో 5 వతరగతి, 6వ తరగతి ఎంట్రన్స్ పరీక్షల్లో మార్కుల ఆధారంగా నల్గొండ జిల్లా దళిత విద్యార్థులను ఎక్కువ సంఖ్యలో కరీంనగర్, వరంగల్, ఖమ్మం జిల్లా గురుకులాలలో సీట్లు కేటాయించారని, దూర ప్రాంతాలకు వెళ్లి చేరిన విద్యార్థులు ఆయా గురుకులాలలో ఉండలేక తమ నల్గొండ జిల్లాకు వచ్చేందుకు ఇష్టపడుతున్నారన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు సైతం తమ పిల్లలను వారానికో రెండు వారాలకో దూరప్రాంతాల గురుకులాలకు వెళ్లలేని పరిస్థితి నెలకొందని, 5, 6 తరగతులు చదువుతున్న విద్యార్థులు తల్లిదండ్రులను వదిలి దూరప్రాంత పాఠశాలలో ఉండలేకపోతున్నారని, విద్యార్థులు విద్యకు దూరమయ్యే అవకాశాలు లేకపోలేదన్నారు. సాంఘిక సంక్షేమ గురుకులాలలో నల్గొండ జిల్లా నుంచి అధిక శాతం విద్యార్థులు ఇతర జిల్లాలకు వెళ్లగా ఆయా జిల్లాల నుంచి నల్గొండ జిల్లా గురుకులాల్లో తక్కువ శాతం విద్యార్థులు వచ్చారని ఆరోపించారు. నల్గొండ జిల్లా విద్యార్థులను ఇతర జిల్లాల గురుకులాల్లో సీట్లు కేటాయించి చదువు పూర్తి చేసినట్లయితే రాబోయే రోజులలో స్థానికత సమస్య కూడా ఉత్పన్నమయ్యే అవకాశం లేకపోలేదన్నారు. ఈ విషయమై సాంఘిక సంక్షేమ గురుకుల ఉన్నతాధికారులు చొరవ తీసుకొని కరీంనగర్, వరంగల్, హనుమకొండ, ఖమ్మం జిల్లాలోని గురుకులాలలో విద్య అభ్యసిస్తున్న నల్గొండ జిల్లాకు చెందిన పేద దళిత విద్యార్థులను నల్లగొండకే బదిలీ చేయాలని, తల్లిదండ్రులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని లింగయ్య కోరారు.

## తపస్ ఆధ్వర్యంలో సిపిఎస్ రద్దు కోరుతూ తహసిల్దార్‌కి వినతి పత్రం




**చేగుంట. ఆగస్టు 25 నవభూమి:** తపస్ మండల శాఖ అధ్యక్షుడు రావుల వెంకటేష్, ఉపాధ్యక్షుడు మధునాల శ్రీనివాస్ మాట్లాడుతూ,తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర శాఖ పిలుపుమేరకు, చేగుంట మండలంలోని వివిధ పాఠశాలలో, సిపిఎస్ రద్దు కోరుతూ నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమం తపస్ సంఘము ఆధ్వర్యంలో కొనసాగించడం జరిగిందని , నేటి ప్రభుత్వం మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా పాతపెన్షన్ పునరుద్ధరించాలని, కొత్తగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలోనైనా సీపీఎస్ ఉద్యోగుల కష్టాలు తొలగి పోతాయని. సీపీఎస్ రద్దుచేసి పాతపెన్షన్ కల్పిస్తారనే ఉద్దేశంతో వేలాది మంది సీపీఎస్ ఉద్యోగ, ఉపాధ్యాయులు ప్రత్యేక తెలంగాణ ఉద్యమం లో చురుకుగా పాల్గొన్నారని,నూతనంగా ఏర్పాటు చేయబడిన తెలంగాణ రాష్ట్రములో పాతపెన్షన్ అమలు చేస్తారా? లేక నూతన పెన్షన్ విధానంలోనే కొనసాగు తారా అంటూ అప్పటి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్రం ఒక లేఖ రాసింది. కానీ, అప్పటి ప్రభుత్వం నూతన పెన్షన్ విధానంలోనే తాము కొనసాగుతామంటూ పిఎస్ఆర్డీఎతో ఒప్పందం చేసుకుందని, తెలంగాణలోని ఏ ఒక్క ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాన్ని కూడా సంప్ర దించకుండానే తెలంగాణ సీపీఎస్ ఉద్యోగులు నూతన పెన్షన్ విధానంలోనే కొనసాగుతారంటూ 2014 ఆగస్ట్ 23 నలి జీవో లిఎం.ఎస్ నెం. 28లి ఇచ్చి సీపీఎస్ ఉద్యోగులకు ఉరితాడు వేసింది అని,తెలంగాణ ఉద్యోగుల పాలిట శాపం గా మారిన జీవో నెం.28 రద్దుచేసి నేటి ప్రభుత్వం పునరుద్ధరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో, జిల్లా ఉపాధ్యక్షురాలు బాలిశెట్టి రేఖ, జిల్లా బాధ్యులు పట్లూరి యాదగిరి,మండల ప్రధాన కార్యదర్శి తంగేళ్లపల్లి కృష్ణమూర్తి, మండల ఉపాధ్యక్షురాలు అమరేశ్వరి, మండల బాధ్యులు రాధా, సంధ్యారాణి, మేముల శ్రీనివాస్, ఉపాధ్యాయులు, రఘుపతి, పీసీ బక్కప్ప, రాజేశ్వర్, ధనుంజయ, షి రిగే శ్రీనివాస్, జగదీశ్వర్, భవాని, శారద, శ్రీవాణి, రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

## గుండ్రాతిమడుగు జిల్లా పరిషత్ పాఠశాలలో ఏకరూప టీషర్టు, ఎన్ఎంఎంఎస్ పుస్తకాల పంపిణీ




**మహబూబాబాద్ టౌన్ ఆగస్టు 23 నవభూమి ప్రతినిధి:** మహబూబాబాద్ జిల్లా కురవి మండలం గుండ్రాతిమడుగు గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాల నందు శనివారం ఏకరూప టీషర్టు ఎన్ఎంఎంఎస్ పుస్తకాలు విద్యార్థులకు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమాన్ని తెలుగు సమితి ఆఫ్ నేబ్రాస్కా, స్ఫూర్తి ఎడ్యుకేషన్ అండ్ రూరల్ డెవలప్మెంట్ ఫౌండేషన్ సంయుక్తంగా నిర్వహించాయి.కార్యక్రమానికి సభాధ్యక్షులుగా హాజరైన కె. జానయ్య మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థుల పట్ల స్ఫూర్తి ఫౌండేషన్ చూపిస్తున్న ఔదార్యం అభినందనీయమని పేర్కొన్నారు. విద్యారంగ అభివృద్ధిలో ఇటువంటి స్వచ్ఛంద సంస్థల పాత్ర ఎంతో కీలకమని అన్నారు.సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు రామసహాయం శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రతి తల్లి దండ్రి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని సూచించారు. ప్రైవేట్ పాఠశాలల ప్రమాణాలకు పోటీగా ప్రభుత్వ పాఠశాలల్లోనూ విద్యార్థులకు నాణ్యమైన వసతులు కల్పించాలన్న లక్ష్యంతో ఈ టీషర్టు పంపిణీ చేశామని తెలిపారు. వారంలో బుధవారం, శనివారం రోజుల్లో విద్యార్థులు ఈ టీషర్టు ధరిస్తూ స్కూల్ గౌరవాన్ని కాపాడాలన్నారు.ఈ కార్యక్రమంలో స్ఫూర్తి ఎడ్యుకేషన్ కోశాధికారి ఆకుల శ్రీకాంత్, మాజీ సర్పంచ్ జంగిలి హరిప్రసాద్, ఉపాధ్యాయులు జి. భద్రు, జి. యాదగిరి, ఎస్. సురేష్, ఆ. మహేశ్, బి. రమ, ఈ. శ్రీధర్, పీ. కమల్ కిషోర్, ఆర్. రాంసింగ్ తదితరులు పాల్గొన్నారు. పాఠశాల విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, గ్రామస్థులు ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేశారు.

## 2025-26 విద్యా సంవత్సరానికి ఉపకార వేతనాలకు దరఖాస్తులు

### బీసీ వెల్ఫేర్ జిల్లా అధికారి బి.రవీందర్



**జనగామ నవభూమి ప్రతినిధి:** 2025-26 విద్యా సంవత్సరమునకు పోస్ట్ మెట్రిక్ కోర్స్ చదువుచున్న అర్హులైన బి.సి ఇబిసి విద్యార్థులు ఫ్రెష్ రెన్యువల్ పోస్ట్-మెట్రిక్ ఉపకారవేతనాల నమోదుకు దరఖాస్తులు చేసుకో గలరని బీసీ వెల్ఫేర్ జిల్లా అధికారి రవీందర్ కోరారు.జిల్లాలో ప్రభుత్వ ప్రైవేట్ ఎయిడెడ్ కళాశాలల్లో ఇంటర్మీడియట్ డిగ్రీ పాలిటెక్నిక్ ఐటిఐ బిటెక్ బిఫార్మసీ యంటెక్. యం.ఫార్మసీ ఫార్మ్ డి వంటి పోస్ట్ మెట్రిక్ కోర్స్ లో విద్యనభ్యదిస్తూ అర్హులైన బిసి, ఇబిసి విద్యార్థులు2025-26 విద్యాసంవత్సరమునకు ఫ్రెష్ రెన్యువల్ పోస్ట్-మెట్రిక్ ఉపకార వేతనాల నమోదు కొరకు హెచ్టిటిపిబీ//తెలంగాణ.ఈపాస్. సిజిజి.గౌట్.ఇన్ వెబ్ సైట్ ద్వారా విద్యార్థినివిద్యార్థులతో దరఖాస్తు చేసుకొనే విధంగాతగుసమాచారం అందించాలని ప్రిన్సిపాల్స్ లను కోరారు.దరఖాస్తు చేసుకొనటకు ఈనెల30చివరి తేధని మరిన్ని వివరాలకు వరంగల్ జిల్లా వెనుక బడిన తరగతుల అభివృద్ధి అధికారి కార్యాలయంలో సంప్ర దించవలసినదిగా బీసీ వెల్ఫేర్ జిల్లా అధికారి బి.రవీందర్ తెలిపారు.

### చిన్నంబావి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల హాస్టల్‌ను

# సందర్శించిన బిజెపి నాయకులు




**చిన్నంబావి ఆగస్టు 23 నవభూమి:**చిన్నంబావి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల హాస్టల్ ను చిన్నంబావి మండల బిజెపి పార్టీ మండల అధ్యక్షులు బొగ్గ కురుమయ్య ఆధ్వర్యంలో బిజెపి పార్టీ రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మండల నాయకులు, కస్తూర్బా గాంధీ బాలికల హాస్టల్ ను సందర్శించారు. హాస్టల్లో విద్యార్థుల వసతి పరిస్థితులు తెలుసుకున్న బిజెపి పార్టీ నాయకులు. ఈ సందర్భంగా బిజెపి పార్టీ రాష్ట్ర నాయకులు కురువ చిన్న మల్లయ్య మాట్లాడుతూ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించాలని, చదువుతో పాటు విద్యార్థులు ఆరోగ్యంగా ఉండేలా శుభ్రమైన వసతి, పరిసరాల పరిశుభ్రత ఉండేటట్లు చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వం తక్షణమే అన్ని ప్రాథమిక సౌకర్యాలను విద్యార్థులకు కల్పించాలని ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు తెలియజేశారు. నాగర్ కర్నూలు జిల్లా బిజెపి పార్టీ జనరల్ సెక్రెటరీ జగ్గారి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులు, హాస్టల్ సిబ్బంది పరిసరాల పరిశుభ్రత పై ప్రత్యేక దృష్టి పెట్టాలని హాస్టల్ ప్రాంగణంలో అపరిశుభ్రత గుర్తించిన వెంటనే అధికారులను సమస్య పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థులు స్వచ్ఛమైన వాతవరణంలో చదివితేనే నిజమైన అభ్యాసం సాధ్యమవుతుందని గుర్తు చేశారు. విద్యార్థులను ప్రోత్సహించి మంచి క్రమ శిక్షణ మంచి అలవాట్లు అలవర్చుకునే విధంగా ఉపాధ్యాయులు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. చిన్నంబావి మండల బిజెపి పార్టీ అధ్యక్షులు బొగ్గ కురుమయ్య విద్యార్థులతో ఆప్యాయంగా ముచ్చటించి వారి సమస్యలు ఏమైనా ఉన్నాయా, మంచి ఆహారం అందిస్తున్నారా లేదా నాణ్యమైన కూరగాయలు ఇస్తున్నారా లేదా, అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో మాట్లాడుతూ క్రమశిక్షణతో చదువుకుంటే భవిష్యత్తులో మంచి స్థాయి సాధించవచ్చని ప్రోత్సహించారు. వారిలో ఉన్న ప్రతిభను పెంపొందించేందుకు తగిన వనరులు అందించడం అవసరమని పేర్కొన్నారు. హాస్టల్ పూర్తిగా పరిశీలించిన బిజెపి పార్టీ రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మండల నాయకులు, వివిధ గ్రామాల నాయకులు, హాస్టల్ పరిసర ప్రాంతాలను పరిశీలన చేసి పరిసరాలలో నీరు నిల్వ ఉండకుండ ఏర్పాట్లు చేయాలని, పిచ్చి మొక్కలను చెత్త చెదారన్ని తక్షణమే తొలగించాలని వీటివల్ల విద్యార్థులు దోమలకాటుకు గురై అనారోగ్యం పాలు అవుతారని, కాంపౌండ్ వాల్ పనులు త్వరగా పూర్తి చేసి పరిశుభ్రంగా ఉంచే విధంగా ఉపాధ్యాయులు తగు చర్యలు తీసుకోవాలని కోరారు. కరెంటు ట్రాన్స్ఫారం కాంపౌండ్ లోపల ఉంటే ప్రమాదం జరిగే సూచనలు ఉన్నాయి కాబట్టి ట్రాన్స్ఫారం కాంపౌండ్ బయట ఏర్పాటు చేయాలని ఉపాధ్యాయులను కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ రాష్ట్ర నాయకులు కురువ చిన్న మల్లయ్య, నాగర్ కర్నూల్ జిల్లా జనరల్ సెక్రెటరీ జగ్గారెడ్డి, చిన్నంబావి మండల అధ్యక్షులు బొగ్గ కురుమయ్య, చిన్నంబావి మండల ఎస్సీ మోర్చా అధ్యక్షులు కత్తి జానీ, మండల జనరల్ సెక్రెటరీ డిఎన్ రాము, బిజెపి పార్టీ సీనియర్ నాయకులు గణేష్ రెడ్డి, పార్టీ కార్యకర్తలు, పాల్గొన్నారు.

# పట్నంలో కార్మిక శాఖ భవనం ఏర్పాటు చేయాలి

◆ భవన నిర్మాణ కార్మికులకు రూ. 10 లక్షల ఇన్సూరెన్స్ కల్పించాలి

◆ సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎం చంద్రమోహన్




**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 23 (నవభూమి ప్రతినిధి):** ఇబ్రహీంపట్నంలో కార్మిక శాఖ భవనం ఏర్పాటు చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎం చంద్రమోహన్ డిమాండ్ చేశారు. శ్రీ మల్లికార్జున భవన నిర్మాణ కార్మిక సంఘం సిఐటియు 2వ మహాసభ ఇబ్రహీంపట్నంలో పాషా నరహరి స్మారక కేంద్రంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు, లేబర్ కార్డు ఉన్న వారికి రూ. 10 లక్షల రూపాయలు ఇన్సూరెన్స్ ఇవ్వాలని అన్నారు. బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నంలో భవన నిర్మాణ కార్మికులకు హెల్పర్ బోర్డులో ఉన్నటువంటి నిధులను వేరే సంస్థలకు మళ్ళించవద్దని చెప్పారు. ఈ నిధులను భవన నిర్మాణ కార్మికులకే వర్తింపచేయాలని, భవన నిర్మాణ కార్మికుడు ప్రమాదవశత్తు చనిపోయిన వారికి ఇన్సూరెన్స్ రూ. 10 లక్షల రూపాయలు, అంగ వైకల్యం పొందిన వారికి రూ. 5 లక్షలు, సహజ మరణానికి రూ. 2 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. 60 సంవత్సరాలు పై వయస్సు దాటిన వారికి నెలకు రూ. 10 వేల పెన్షన్ ఇవ్వాలని, పెళ్ళికానుక రూ. లక్ష రూపాయలు ఇవ్వాలని అన్నారు. గత టీఆర్ఎస్ ప్రభుత్వం ఇబ్రహీంపట్నం మండలం సాయ గూడ గ్రామంలో కార్మిక శాఖ భవనం స్థలము ఏర్పాటు చేసిందని, రూ. కోటి భవనానికి మంజూరు చేసిందని కానీ ఇప్పటి వరకు భవనానికి ఎటువంటి పనులు చేయలేదని చెప్పారు. ఆ భవనానికి కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేసి నిర్మాణం చేయాలని అన్నారు. ఈ మహాసభ సందర్భంగా 9 మందితో నూతన కమిటీ ఎన్నుకున్నారు. కమిటీ గౌరవ అధ్యక్షులుగా నర్కుడి యాదయ్య, అధ్యక్షులుగా చింతపట్ల ఎల్లేశ , ప్రధాన కార్యదర్శి బొస్పల్లి రాజు, కోశాధికారి కొంగర జంగయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ సంతోష్ కుమార్, ఓ శ్రీను, సహాయ కార్యదర్శి లుగా అంకమ్మరావు, నర్కుడు సురేష, పచ్చల జంగయ్య లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి వై స్వప్న, మున్సిపల్ కన్వీనర్ చింతపట్ల ఎల్లేశ, నాయకులు బి గిరి, ఈ వీరేషం, వి వెంకటేష్, ఎం శివ, జి తిరుపతయ్య, ఎం మహేష్, కె శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

# గురునానక్ విశ్వవిద్యాలయంలో న్యాయ కోర్సులు




**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 23 (నవభూమి ప్రతినిధి):** ఇబ్రహీంపట్నం సమీపంలోని గురునానక్ విశ్వవిద్యాలయం, తన విద్యా ప్రస్థానంలో మరో కీలక మైలురాయిని అధిగమించింది. బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (బీసీఐ) ఆమోదం పొందిన నూతన న్యాయ కోర్సులు బీ ఏ ఎల్ఎల్ బి (5 ఏళ్ల ఇంటిగ్రేటెడ్ ప్రోగ్రాం), ఎల్ఎల్ బి (హానర్స్ - 3 ఏళ్ల ప్రోగ్రాం) ప్రారంభించినట్లు యాజమాన్యం ప్రకటించింది. ఈ కోర్సులు విద్యార్థులకు నాణ్యత విద్యా, ప్రాక్టికల్ శిక్షణ, నైతిక విలువలపై దృష్టి సారించేలా రూపొందించబడ్డాయని న్యాయ రంగంలో కెరీర్ ఆరంభించాలనుకునే యువతకు ఇది ఒక గొప్ప అవకాశంగా నిలుస్తుందని తెలియచేసింది. యూనివర్సిటీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ లా ఏర్పాటు ద్వారా, నాణ్యమైన న్యాయ విద్యను అందించడంపై యూనివర్సిటీ యొక్క అంకితభావాన్ని మరింత బలపరుస్తోందని గురు నానక్ యూనివర్సిటీ ఛాన్సలర్ సర్దార్ గగన్‌దీప్ సింగ్ కోహ్లీ హర్షం వ్యక్తం చేశారు. ఇది పరిశోధన సంస్కృతి పెంపొందించడానికి, విద్యార్థులను న్యాయవాదులు, కార్పొరేట్ న్యాయ నిపుణులు, న్యాయాధికారులు, న్యాయ రంగంలో నాయకులుగా తీర్చిదిద్దేందుకు దోహదపడుతుందని తెలిపారు.ఈ సందర్భంగా గురు నానక్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డా హెచ్ఎస్ సైనీ, యూనివర్సిటీ రెక్టర్ డా సి కల్లైరాసాన్, రిజిస్ట్రార్ డా విశాల్ వాలియా, బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా కు ధన్యవాదాలు తెలిపారు. తమ సంతోషాన్ని వ్యక్తపరుస్తూ తమ యూనివర్సిటీ ద్వారా విద్యార్థులకు ఉత్తమమైన విద్యా, సమగ్ర విద్యార్థి అభివృద్ధిపై మరియు అభివృద్ధిశీల విద్య ద్వారా దేశ నిర్మాణంపై విశ్వవిద్యాలయం నిబద్ధతను పునరుద్ఘాటించారు. ఈ ఆవిష్కరణ గురు నానక్ యూనివర్సిటీ 24 సంవత్సరాల విద్యా ప్రావీణ్యాన్ని ఆధునిక వృత్తిపరమైన కోర్సులతో మిళితం చేస్తూ, న్యాయ రంగంలో కొత్త మార్గాలను అన్వేషించాలనుకునే విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని న్యాయ నిపుణులు అభిప్రాయపడ్డారు.



# విద్యార్థులకు విద్యతో పాటు నాణ్యమైన ఆహారం అందించాలి




**కాటారం,ఆగస్టు 23 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలోని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ అర్బన్ రెసిడెన్షియల్ బాలుర పాఠశాలలో శనివారం రోజున కాటారం మండల పంచాయతీ అధికారి వీరస్వామి సందర్శించి తనిఖీలు నిర్వహించారు. హాస్టల్ నిర్వహణ,పాఠశాల సిబ్బందికి సంబంధించిన పలు రికార్డు లను క్షుణ్ణంగా పరిశీలించారు.తరగతి గదులు,వంటశాల,డైనింగ్ హాల్,హాస్టల్ చుట్టూ ప్రక్కల పరిసరాల పరిశుభ్రత పట్ల కలియ తిరుగుతూ పరిశీలించాడు.పాఠశాల ప్రిన్సిపల్,సిబ్బంది విద్యార్థుల పట్ల,కళాశాల పట్ల చూపెడుతున్న సమిష్టీ కృషి పై సంతృప్తి వ్యక్తం చేశారు.హాస్టల్ నిర్వహణలో ఇంకా మెరుగుదల కోసం పాఠశాల ప్రిన్సిపల్ కు,సిబ్బంది కి కొన్ని సూచనలు సలహాలు సూచించారు.విద్యార్థులతో కలిసి బోజనాలు చేశారు.తరగతులు బాగా జరుగుతున్నాయా,భోజనం బాగుంటుందా, మినరల్ వాటర్ ఇస్తున్నారా,ఉపాధ్యాయులు ప్రతిరోజూ హాజరవుతున్నారా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.సిబ్బంది,ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్ లను పరిశీలించారు.వంటశాలలో తనిఖీలు నిర్వహించి వండిన వంటలను తనకీలు నిర్వహించి తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కాటారం మండల పంచాయతీ అధికారి వీరస్వామి,గ్రామ పంచాయతీ కార్యదర్శి షకీర్ ఖాన్,పాఠశాల ప్రిన్సిపల్,సిబ్బంది,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ ఉద్యోగులపై అమలు చేస్తున్న సీపీఎస్‌ను రద్దు చేసి పాత ఫంక్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి




**చిన్నంబావి ఆగస్టు 23 నవభూమి:**చిన్నంబావి మండల కేంద్రంలోని టీపియుస్ చిన్నంబావి మండల అధ్యక్షుడు అనుకలి శివ రాముడు ఆధ్వర్యంలో చిన్నంబావి మండలం లోని వివిధ గ్రామాల ఉపాధ్యాయులు ఉద్యోగుల కొత్త పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని చిన్నంబావి మండల తాసిల్దార్ కార్యాలయంలో చిన్నంబావి మండల ఉపాధ్యాయ సంఘాలు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. 2004 సెప్టెంబర్ 1 తర్వాత ఉద్యోగంలో చేరిన ఉపాధ్యాయులు, ఉద్యోగులపై అన్యాయంగా అమలు చేస్తున్న సీపీస్ (కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ) ను రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని వెంటనే పునరుద్ధరించాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (టీపీయుస్) డిమాండ్ చేస్తోంది. టీపీయుస్ నాయకులు పేర్కొంటూ, "2004 ఆగస్టు 23న వెలువడిన చీకటి జీవో నం. 28 ద్వారా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అమలులోకి వచ్చిన కొత్త పెన్షన్ విధానం ఉపాధ్యాయ ఉద్యోగుల పట్ల తీవ్ర అన్యాయం 2023 డిసెంబర్ ఎన్నికల సమయంలో అధికార పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం 100 రోజులలోపే సీపీస్ రద్దు చేస్తామని చెప్పిన వాగ్దానాన్ని ప్రభుత్వం వెంటనే అమలు చేయాలి" అని తెలిపారు. ఈ మేరకు చిన్నంబావి మండల తహసీల్దార్ కార్యాలయంలో శ్రీ జి. రాజవర్ధన్, ఆర్ ఐ రాజవర్ధన్ గారికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో టీపీయుస్ జిల్లా కార్యవర్గ సభ్యులు భరత్ కుమార్, శ్రీలక్ష్మీ, శైలజా, సీనియర్ సభ్యులు శ్రీనివాసమూర్తి, మండల అధ్యక్షుడు అనుకలి శివరాముడు, శివలీల, షబానా, వనిత, గాయత్రి, సాయికుమారి, నరేందర్, రాఘవేంద్ర, మధు, రవి, సంజీవ్, రాజు, గణేష్ తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు. తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (టీపీయుస్ )

## తుర్కయంజాల్‌లో హైడ్రా కూల్చివేతలు

### కబ్జాల చెర వీడిన పార్కు స్థలం

**అబ్దుల్లాపూర్ మెట్, ఆగస్టు 23 (నవభూమి ప్రతినిధి):** తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలో పార్కు స్థలంలో అక్రమ నిర్మాణాలను హైడ్రా అధికారులు కూల్చివేశారం మున్సిపాలిటీ పరిధిలోని 21వ వార్డు శ్రీ సూర్య సాయి నగర్ కాలనీలో సర్వేనెంబర్ 201లోని 482 గజాల పార్కు స్థలంలోని ఆక్రమణలను హైడ్రా ఇన్స్పెక్టర్ తిరుమలేశ్ సిబ్బందితో కలిసి కూల్చివేతలు చేపట్టారు. 201 సర్వే నెంబర్ లో 283, 284 ప్లాట్లు తుర్కయంజాల్ మున్సిపాలిటీ పై 2018 సంవత్సరంలో రిజిస్ట్రేషన్ అయిందని హైడ్రా అధికారులు తెలిపారు. అనంతరం 482 గజాల పార్కు స్థలం తుర్కయంజాల్ మున్సిపాలిటీ కి సంబంధించిందని మున్సిపల్ అధికారులు బోర్డు ను పాతారు. పార్క్ స్థలాన్ని కాపాడినందుకు శ్రీ సూర్య సాయి నగర్ కాలనీవాసులు హైడ్రా అధికారులకు, మున్సిపల్ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదిభట్ల సీఐ రవికుమార్, ఎస్ఐ నోయల్ రాజ్, హైడ్రా సిబ్బంది, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల అస్వస్థతపై సమగ్ర విచారణ జరిపి బాధ్యుల పై కటిన చర్యలు తీసుకోవాలి




**భూపాలపల్లి,ఆగస్టు 23 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సుభాష్ కాలనీ అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్లో విద్యార్థులు మంచినీరు తాగి 13 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు.దీనిపైన జిల్లా అధికారులు సమగ్ర విచారణ జరిపించి బాధ్యుల పై కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఐ ఎంఎల్ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్ అధికారులను డిమాండ్ చేశారు.భూపాలపల్లి సుభాష్ కాలనీ గాంధీనగర్ అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్లో 13 మంది విద్యార్థులు ఆహారం తిని వాటర్ తాగి అస్వస్థతకు గురైన విద్యార్థులను స్థానిక ప్రిన్సిపల్ వెంటనే 100 పడకల హాస్పిటల్ తరలించి వైద్యం అందించారు.కాని ఘటన జరిగిన వెనుక కారణాలు ఏమున్నాయి,అసలు ఎవరు చేశారు అనే దానిపై సమగ్ర విచారణ జరిపించి అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాల ప్రిన్సిపల్, సిబ్బంది పై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం అన్నారు.బాధ్యులు ఎంతటి వారైనా వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని సిపిఐ ఎంఎల్ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్ అధికారులను డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఐసా జిల్లా సెక్రెటరీ శీలపాక నరేష్,పార్టీ నాయకులు రాజు పాల్గొన్నారు.

## మట్టి గణపతి విగ్రహాలతో పర్యావరణ పరిరక్షణ కాపాడండి



**జనగామ నవభూమి ప్రతినిధి:** ఈనెల 27బుధవారం రోజున జరుగు వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని జిల్లా ప్రజలు మట్టి గణపతి విగ్రహాలను ప్రతిష్ఠించి పర్యావరణ పరిరక్షణను కాపాడండని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ కోరారు మట్టి గణపతులను ప్రతిష్ఠించడం వలన పర్యావరణం కాలుష్యం కాకుండా వుంటుందని మట్టి గణపతుల నిమజ్జనం వలన నీటి కాలుష్యాన్ని కూడాఅరికట్టవచ్చని కలెక్టర్ తెలిపారు.అదేవిధంగా బిసి.సంక్షేమ శాఖ అధికారులు మట్టి గణపతులను తయారుచేసే కుమ్మరి,శాలివాహన కులముల వారికి తగిన ప్రోత్సాహము ఆర్థిక తోడ్పాటు అందించాలన్నారు.మునిసిపల్ కమీషనర్లు, జిల్లా కాలుష్య నియంత్రణ అధికారులు కుమ్మరి,శాలివాహనులచే తయారు చేయబడిన మట్టి గణపతి విగ్రహాలను ప్రజలు ఎక్కువ సంఖ్యలో ప్రతిష్ఠించే విదంగా ప్రోత్సహించాలని కలెక్టర్ ఆదేశించారు.

